:: "శ్రీమద్రామాయణం – బా ల కా ం డ – సకలసంపత్ప్రదం" ::

:: శ్రీ అన్నమాచార్యుల సంకీర్తన – 11.08.2021 ::

:: గానం : శ్రీ గరిమెళ్ళ బాలకృష్ణ ప్రసాద్ ::

**01.** పల్లవి : చూడరమ్మ సతులాల సోబాన పాడరమ్మ ।
కూడున్నది పతి చూడికుడుత నాంచారి ॥ ॥ చూడరమ్మ ॥

**02.** చరణం : శ్రీమహాలక్ష్మి యట సింగారాలకే మరుదు ।
కాముని తల్లియట చక్కదనాల కేమరుదు ।
సోముని తోబుట్టువట సొంపు కళలకేమరుదు ।
కోమలాంగి ~~ఈ~~ చూడికుడుత నాంచారి ॥ ॥ చూడరమ్మ ॥

**03.** చరణం : కలశాబ్ధి కూతురట గంభీరాల కేమరుదు ।
తలప లోకమాతయట దయ మరి ఏమరుదు ।
జలజ నివాసినియట చల్లదన మేమరుదు ।
కొలది మీర ~~ఈ~~ చూడికుడుత నాంచారి ॥ ॥ చూడరమ్మ ॥

**04.** చరణం : అమర వందితయట అట్టే మహిమ ఏమరుదు ।
అమృతము చుట్టమట ఆనందాల కేమరుదు ।
తమితో శ్రీ వేంకటేశు తానె వచ్చి పెండ్లాడే ।
కొమెర వయస్సు ~~ఈ~~ చూడికుడుత నాంచారి ॥ ॥ చూడరమ్మ ॥

\- - -